ప్రజాశక్తి
బుధవారం 12 మార్చి 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

ఎగ్జిబిషన్ సొసైటీ పూర్వ వైభవానికి కృషి

- వనరుల సద్వినియోగంతో కార్యకలాపాలకు పునరుత్తేజం
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

దశాబ్దాల చరిత్ర ఉన్న కృష్ణా పారిశ్రామిక, వ్యవసాయ ఎగ్జిబిషన్ సొసైటీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని, సొసైటీ కార్యకలాపాలకు జవసత్వాలు తెచ్చేందుకు సమగ్ర కార్యాచరణ అవసరమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులతో సమావేశం అయ్యారు. 1975 మొదలు సొసైటీ కార్యకలాపాల్లో చోటుచేసుకున్న ఘటనలను సభ్యులు వివరించారు. కలెక్టర్ నేతత్వంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ నిర్వహణతో పాటు వివిధ సందర్భాల్లో సొసైటీ ద్వారా చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను కూడా వివరించారు. విద్యా రంగంలోనూ సొసైటీ భాగస్వామ్యాన్ని తెలిపారు. (మిగతా 2లో)

అవసరం కొండంత... లక్ష్యం గోరంత

కృష్ణాజిల్లాలో రైతుల నుంచి సేకరించాల్సిన ధాన్యం 2.50 లక్షల మెట్రిక్ టన్నులు

తాజాగా ఇచ్చిన లక్ష్యం 30 వేల టన్నులే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణకు లక్ష్యాన్ని కేటాయించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. కొండత ధాన్యం సేకరించాల్సి ఉండగా గోరంత మాత్రమే సేకరణ లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చింది. రైతుల నుంచి మరో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాల్సి ఉంటుందని జిల్లా అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కేవలం 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించేందుకు అవకాశం కల్పించడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.

2024-25 ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాలో 3,75,053 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగైంది. సగటున ఎకరాకు 2,610 కిలోల చొప్పున మొత్తం 9.79 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ

అంచనా. 2024 నవంబర్ 23 నుంచి 2025 మార్చి 10వ తేదీ వరకు జిల్లాలోని 69,462 మంది రైతుల నుంచి 2,17,241 ఎకరాల్లోని 5.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. మరో 1,57,812 ఎకరాలకు సంబంధించి 4,11,889 టన్నులు ధాన్యం రైతుల వద్ద నిల్వ ఉంది. బహిరంగ మార్కెట్‌లో అధిక విలువ ఉండే బిపిటి 5204 రకం 1,61,889 టన్నులు ఉంటుందని అంచనా. బిపిటిలను మినహాయిస్తే మరో 2.50 లక్షలు ప్రభుత్వం సేకరించాల్సి ఉండగా కేవలం 30 వేల టన్నులు సేకరణకు మాత్రమే అవకాశం కల్పించింది.

వరి నూర్పిళ్లు వేగవంతం

రబీ అపరాలు నూర్పిడి పూర్తయిన వ్యవసాయ భూముల్లో నిల్వ ఉన్న ఖరీఫ్ వరి కుప్పలు నూర్పిడి చేస్తున్నారు. ఈ నెల 7వ తేదీ నాటికి ప్రభుత్వం అంతకు ముందు ఇచ్చిన లక్ష్యం పూర్తవ్వడంతో ఆర్‌ఎస్‌కెల్లో సేకరణ నిలిపివేశారు. రైతుల నుంచి ఆందోళన రావడంతో తాజాగా 30 వేల టన్నుల సేకరణ లక్ష్యాన్ని కేటాయించారు. సేకరించాల్సిన ధాన్యం భారీగా ఉండగా, నామమాత్రంగా లక్ష్యం ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం పూర్తయితే మిల్లర్లకు ధాన్యాన్ని అడిగినంతకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎన్‌టిటిపిఎస్ కాలుష్యంతో అనారోగ్యం

- భవిష్యత్తులో అమరావతికి పర్యావరణ ముప్పు
- బూడిద చెరువును పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నంలోని నార్ల తాతారావు ధర్మల్ పవర్‌స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్) కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని సిపిఎం నాయకులు మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలోని బూడిద చెరువు ప్రాంతాల్లో సిపిఎం బృందం మంగళవారం పర్యటించింది. స్థానిక ప్రజలతో, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులతో నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ ఎన్‌టిటిపిఎస్ కాలుష్యంతో ఇబ్రహీంపట్నం, కొండపల్లి పరిసర ప్రాంతాల గ్రామాల్లోని లక్ష మందికి పైగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొందరు అనారోగ్యంతో మృత్యువాత పడ్డారని చెప్పారు. ప్రజారోగ్యం క్రమంగా క్షీణిస్తోందని, శ్వాసకోస, కిడ్నీ సంబంధిత వ్యాధులతో అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్లాంట్ నుండి వస్తున్న పొగ, దుమ్ము, ధూళి, బొగ్గు వల్ల వస్తున్న కాలుష్యం, తడి, పొడి బూడిదతో (మిగతా 2లో)

బూడిద కాలుష్యంపై స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు బాబూరావు, డివి కృష్ణ తదితరులు

కాలపరిమితి సర్క్యులర్‌పై శాసన మండలిలో మాట్లాడతా

విఒఎల ధర్నాలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

వార్త మెయిన్‌లో

విజయవాడ ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న విఒఎలు

12-3-2025 బుధవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.22
13-03-2025 గురువారం
సహర్ (ఉదయం) : 4.59

శ్రీరస్తు స్వయంభు శుభమస్తు అవిఘ్నమస్తు
శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము, నెమలి
గంపలగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా. ఫోన్ : 08673 - 294633, 294655

ఆహ్వానము
నెమలి గ్రామంలో వేంచేసియున్న
శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవములు
ది12-03-2025 బుధవారం నుండి
ది. 17-03-2025 సోమవారం వరకు జరుగును.
శ్రీ స్వామివారి కళ్యాణము ది.014-03-2025
శుక్రవారం రాత్రి 9-00 గం.లకు జరుగును.

1) శ్రీ స్వామివారి కళ్యాణమునకు పీటలపై కూర్చొనదలచిన దంపతులు రూ.5,116/-లు దేవస్థాన కార్యాలయంలో చెల్లించి తగు రశీదు పొందగలరు.
2) శ్రీ స్వామివారి దేవస్థానములో నిత్య అన్నదాన పథకమునకు రూ. 5,116/-లు ఆ పైన ఎంతైనను చెల్లించినచో అందుపై వచ్చు వడ్డీతో దాత కోరిన రోజున శ్రీ స్వామివారికి పూజ జరిపించి భక్తులకు అన్నదానము జరిపించబడును.
3) శ్రీ స్వామివారికి ప్రతి సోమ, శుక్రవారము, శుద్ధ ఏకాదశి, పునర్వసు నక్షత్రము రోజు మరియు పర్వదినములలో ఉదయం 6-00 గం.లకు విశేష అభిషేకము జరుగును.
4) భక్త మహాశయులందరు శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవములకు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన

ది. 12-03-2025 బుధవారం అంకురార్పణ (పెండ్లి కుమారుని చేయుట)
ది. 13-03-2025 గురువారం శేషవాహన మహోత్సవము
ది. 14-03-2025 శుక్రవారం రాత్రి 09-00 గం.లకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవము
ది.15-03-2025 శనివారం రథోత్సవము
ది. 16-03-2025 ఆదివారం పల్లకీ ఉత్సవము
ది.17-03-2025 సోమవారం పవళింపు సేవ

చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులు
శ్రీ స్వామివారి సేవలో...
ఎన్.సంధ్య సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

13న గోరా టెక్నోహబ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: యువతను ఆత్యాధునిక సైన్స్, టెక్నాలజీ వైపు ప్రేరేపించేందుకు గోరా టెక్నో హబ్ కృషి చేస్తుందని గోరా టెక్నో హబ్ చైర్మన్ డాక్టర్ జి.సమరం పేర్కొన్నారు. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వైపు పరుగులు పెడుతుందని, రాబోయే రోజుల్లో ప్రపంచం మరింతగా మనిషికి చేరువవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సైన్స్ అండ్ టెక్నాలజీని యువతరానికి చేరువ చేయడం కోసం విజయవాడలోని నాస్తిక కేంద్రంలో ఏర్పాటు చేసిన గోరా టెక్నోహబ్‌ను ఈ నెల 13న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సమరం మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అత్యధికంగా జరిగిన ఆవిష్కరణలు, భవిష్యత్తులో జరగబోయే నూతన ఆవిష్కరణలను తెలియజేస్తూ యువతరాన్ని సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, కోర్సుల వైపు ప్రేరణ కలిగించి రాబోయే తరం వారిని యంగ్ సైంటిస్టులుగా తీర్చిదిద్దడం కోసం గోరా టెక్నో హబ్ కృషి చేస్తుందని వివరించారు. విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ రెగ్యులర్‌గా వర్క్‌షాప్‌లు, సెమినార్లు, నిపుణులైన సైంటిస్టులతో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రోబోని గైడ్‌గా ఏర్పాటు చేయడమే కాకుండా రోబోటిక్ సైన్స్ అండ్ టెక్నాలజీతో కష్టతరమైన ఎలాంటి పని అయినా సులభంగా చేసే విధంగా కళ్లకి కట్టినట్లు ఆవిష్కరణలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టెక్నో హబ్‌ను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి ప్రారంభిస్తారని, ఎంఎల్ఎ మండల బుద్ధప్రసాద్ సభకు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో గోరా సైన్స్ సెంటర్ డైరెక్టర్ నియంత, రష్మీ, సకల తదితరులు పాల్గొన్నారు.

మ్యాంగో మార్కెట్ పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం మ్యాంగో మార్కెట్లో ఫైర్ సేఫ్టీ ను విఎంసి ఫైర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాంగో మార్కెట్ లో గల అన్ని కోల్డ్ స్టోరేజ్ లను విచ్చేసి వాటికి కావాల్సిన అగ్నిమాపక చర్యలు తీసుకోవాల్సిందిగా ఇదివరకే అక్కడున్న వ్యాపారస్తులకు వియంసి ఫైర్ సిబ్బంది తెలియజేయగా, వారు పటిష్టమైన అగ్నిమాపక చర్యలు తీసుకున్నారా లేదా వంటి విషయాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్నిమాపక చర్యలు తీసుకొని వ్యాపారస్తులకు, సత్వరమే తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఎన్‌టిటిపిఎస్ కాలుష్యంతో అనారోగ్యం

విడుదలవుతున్న కాలుష్యంతో పరిసర ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయని అన్నారు. ఒకవైపు నీరు, మరోవైపు గాలి కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. కలుషిత నీటితో పంట పొలాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. మరోవైపు బూడిద అక్రమ తరలింపు, అక్రమ కాంట్రాక్టులు, ఇతర అవినీతితో పాలక పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, కొందరు ఉన్నతాధికారులు కోట్లు సంపాదిస్తున్నారని విమర్శించారు. స్థానికులు, ప్రజా సంఘాలు, సిపిఎం కాలుష్యానికి వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ కోసం పలుసార్లు ఆందోళనలు చేసినట్లు తెలిపారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సుమోటోగా కాలుష్య నివారణ చర్యలు చేపట్టిందని, ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పలు ఆదేశాలు ఇచ్చిందని, నిపుణుల కమిటీలు తనిఖీ చేసి కాలుష్య నివారణలో విద్యుత్ ప్లాంట్ యాజమాన్యం పలు ఉల్లంఘనలకు పాల్పడినట్లు నిర్ధారించిందని చెప్పారు. అయినా కాలుష్య నివారణా చర్యలను యాజమాన్యం పూర్తిగా విస్మరించిందని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని విమర్శించారు. కాలుష్యం నివారణకు నిధులు కేటాయిస్తామని ప్రకటనలే తప్ప ఆచరణ లేదన్నారు. బూడిద పైపులైన్లను ఉద్దేశపూర్వకంగానే దెబ్బతీసి బూడిద అక్రమ రవాణా చేస్తున్నారని విమర్శించారు. రోడ్లు, కాలువలు బూడిదతో నిండిపోయాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఒకవైపు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపుతూ మరోవైపు కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా వారిని దోపిడీ చేస్తున్నారన్నారు. ఇంకొక వైపు కాలుష్యాన్ని నివారించకుండా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారన్నారు. వీటన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాలుష్య నివారణకు రూ.100 కోట్లు విడుదల చేయాలని, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా మార్చి నెలాఖరు లోపు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలందరికీ ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎయిమ్స్,హెల్త్ యూనివర్సిటీల ప్రత్యేక వైద్య నిపుణులతో ప్రజారోగ్యంపై సర్వే చేయించి నివేదిక రూపొందించాలని, కాలుష్యంతో, అనారోగ్యంతో, ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, ఇబ్రహీంపట్నం, రాజధాని అమరావతితో ముడిపడిన ఈ కాలుష్య సమస్యపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని డిమాండ్ చేశారు. నెలాఖరులోపు ప్రభుత్వం, యాజమాన్యం స్పందించకపోతే ఏప్రిల్లో స్థానిక ప్రజలందరినీ కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు ఎస్‌సిహెచ్ శ్రీనివాస్, శ్రీనివాస్, మహేష్, విటల్, సుధాకర్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ సొసైటీ పూర్వ వైభవానికి కృషి

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ సమగ్రాభివద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దష్టిసారించిందని, ఇలాంటి నగరంలో ఎగ్జిబిషన్ సొసైటీ కార్యకలాపాలను క్రియాశీలం చేసి, నూతనుత్తేజం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఆధునికతకు అనుగుణంగా ఎగ్జిబిషన్ల నిర్వహణపై దష్టిసారించడం జరుగుతుందన్నారు. సొసైటీలోని సీనియర్ సభ్యుల ఆలోచనలకు తోడు పరిశ్రమలు మొదలు వివిధ రంగాల్లోని యువ శక్తి భాగస్వామ్యంతో సొసైటీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. సొసైటీ ద్వారా ఎప్పటికప్పుడు క్రమంతప్పకుండా ఎగ్జిబిషన్ల నిర్వహణకు తద్వారా నగరంలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు సమష్టి కషి, పటిష్ట ప్రణాళిక అవసరమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి జీవీ రామారావు, జాయింట్ సెక్రటరీ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE CHIRALA

E.P.No. 2/2025

IN

O.S.No.60/2012

Between:
Indian Overseas Bank,
Rep. by its Branch Manager,
Chirala .... D.H.R

V/s

1.Kasi, Sankara Sita Rama Prasad,
2.Kolla. Kishore Kumar .....J.D.Rs

To
2nd J.D.R
Kolla. Kishore Kumar, S/o Late Kolla. Venkateswarlu, Hindu Aged about 57 years, Business, R/o D.No. 23-6-38, Wood Nagar, Chirala, Chirala Mandal Prakasam District, Present Bapatla District

Please take notice that the D.H.R Bank filed the above E.P. against the 2nd J.D.R. for recovery of the E.P. amount and the Hon'ble Court same was posted on 25-03-2025 for your appearance in the above EP. ie. 2nd J.D.R. at 10.30 am. in the above said court. If you failed To appear in person or through an advocate on the above date, time and place. The matter will be heard and decided in your absence and appropriate orders will be passed.

// By order of the Court //

Nalluri RAMU, MA., L.L.B.
Advocate & Notary,
Wood Nagar, Chirala
Cell: 9949263862

గ్రామపంచాయతీ కార్యాలయం, పురుషోత్తపట్నం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 12/2025 **తేది : 10-3-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ నందు ది.1-4-2025 నుండి 31-03-2026 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 17-3-2025 సోమవారం ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.1-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. ఇతర వివరములను ఈ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరముల	కావల్సిన వ్యక్తులు	పనికాలము	ధరావత్తు
1.	ట్యాంకు వాచరు	1	1-04-2025 నుండి 31-03-2026	500/-
2.	ట్యాంకు మోటార్ ఆపరేటర్	1	1-04-2025 నుండి 31-03-2026	500/-
3.	పారిశుధ్య నిర్వహణ	4	1-04-2025 నుండి 31-03-2026	500/-
4.	ఎలక్ట్రీషియన్	1	1-04-2025 నుండి 31-03-2026	500/-
5.	ట్రాక్టర్ డ్రైవర్	1	1-04-2025 నుండి 31-03-2026	500/-

గమనిక : 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

సం॥ మాదల రోహిణి
సర్పంచ్
పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ

సం॥ కె.ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతి కార్యాలయము, తోలుకోడు

మైలవరం మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 4/2025 **తేది:11-03-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, మైలవరం మండలం, తోలుకోడు గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు లేబరు పనుల నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లయ్‌దారుల నుండి 2025-26 ఆర్థిక సం॥నకు అనగా (ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు) ఈ దిగువ షెడ్యూలులో చూపిన ప్రకారం పనులు చేయుటకు గాను ది. 17-3-2025వ తేదీ సోమవారం మధ్యాహ్నం గం.12-30 లకు సీల్డు టెండర్లు సదరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే స్వీకరించబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణీత టెండర్ల రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండరుదారులు సమక్షంలో అదేరోజు సాయంత్రం 4-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ పనులు (మోటారు ఆపరేటరు -1 వ్యక్తి)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు
2.	ప్రజారోగ్య పారిశుధ్య పనులు (స్వీపర్లు) -3 ముగ్గురు వ్యక్తులు	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు
3.	వీధి దీపాల నిర్వహణ పనులు (ఎలక్ట్రీషియన్) - ఒక వ్యక్తి 1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు

నోట్ : 1) గతంలో గ్రామపంచాయతీ నందు పనిచేసిన అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- శ్రీ ఓ.దుర్గారెడ్డి
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తోలుకోడు

సం/- డి.గోపాలరావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తోలుకోడు

గ్రామ పంచాయతి కార్యాలయం -పెద ఓగిరాల

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 07/2024-25 **తేది 11-03-2025.**

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం పెదఓగిరాల గ్రామ పంచాయతి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు నిర్వహించుటకు సీల్డ్ టెండర్లు ది. 18-03-2025 ఉదయం 11.00గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు వ్యక్తిగత టెండర్లు నుండి కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీలు టెండర్లు స్వీకరించబడి అదే రోజు మధ్యహ్నం 3.00గం.లకు అప్పటి వరకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షం లో సీల్ టెండర్లు తెరవబడును..ఇతర విషయములు పంచాయతి కార్యాలయం లో పని చేయు పని వేలల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని పేరు	సంఖ్య	కాలము	ధారవత్తు
1	సానిటేషన్ సిబ్బంది	9	1-4-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
2	టాక్ ఆపరేటర్	1		1000/-
3	ట్రాక్టర్ అండ్ ఆటో డ్రైవర్	1		1000/-
4	ఎలక్ట్రీషియన్	1		1000/-

నోటు :- 1. గతం లో పనిచేసిన వర్కర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును
2.గ్రామ పంచాయతి నిధుల నిల్వను బట్టి నెలకు ఒక పర్యాయం సొమ్ము చెల్లించబడును.

సం॥ వి.కృపాకుమార్,
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ పెదఓగిరాల.

గ్రామ పంచాయతి కార్యాలయము, పెనుమెత్స

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2025 **తేది: 12-3-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, పెనుమెత్స గ్రామపంచాయతి పరిధిలో 2025-2026 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 17-03-2025న ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం గం. 12.30 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	ట్యాంకు ఆపరేటర్-1 (ఒకరు 2 ట్యాంకులకు)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	వ్యక్తిగత టెండర్లకు రూ.1000/-లు
2.	స్వీపర్-1 (ఒకరు)	--డిటో--	
3.	ఎలక్ట్రీషియన్-1 (ఒకరు)	--డిటో--	

గమనిక: 1) టెండరులో పాల్గొనే వారికి పని గురించి గతంలో అనుభవం కలిగి వుండవలెను.
2) గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి వేతనములు చెల్లించబడును.

సం॥ డి.అచ్చుమాంబ
సర్పంచ్
గ్రామ పంచాయతి, పెనుమత్స

(సం) కె.అశ్విని
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, పెనుమత్స

గ్రామపంచాయతీ కార్యాలయం, భద్రిరాజుపాలెం

తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా

ఆర్.ఓ.సి. నెం. 10/2025 **టెండరు ప్రకటన** **తేది : 11-03-2025**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, భద్రిరాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రోజువారీ రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లు ది. 25-03-2025వ తేదీన మంగళవారం ఉదయం 11-00 గం.ల వరకు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు తెరువబడును. కావున సదరు టెండర్లలో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరములు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకొన వలయును.

వ.నెం.	పనివివరములు	కావలసిన వ్యక్తుల సంఖ్య	ఒక్కొక్కరికి ధరావత్తు
1.	ప్రజారోగ్యం పారిశుధ్యము	3	రూ.500/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుట	2	రూ.500/-
3.	వీధి దీపముల రిపేరులు మరియు నిర్వహణ పనులు నిర్వహించుట	1	రూ.500/-

నోట్ : 1 గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం॥ కొక్కిలిగడ్డ హేమలత
సర్పంచ్
భద్రిరాజుపాలెం గ్రామపంచాయతీ

సం/- డి.తావీర్యా
పంచాయతీ కార్యదర్శి, భద్రిరాజుపాలెం
తోట్లవల్లూరు మండలం.

వేతనాలు చెల్లించాలని కార్మికుల ఆందోళన

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ పంచాయతీ పరిధిలో ఉన్న రిలయన్స్ గోదాం వద్ద పెండింగ్ వేతనాల కోసం కార్మికులు మంగళవారం ఆందోళన చేపట్టారు. రెండు నెలల వేతనాలు చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని కార్మికుల నినాదాలు చేశారు. కార్మికుల ఆందోళనలో సిఐటియు నాయకులు కే. వెంకటేశ్వరరావు, పి. వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, సిఐటియు నాయకులు తాతబ్బాయి, కళ్ళం రాంబాబు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ గోదాములో 300 మంది పనిచేస్తుండగా 180 మంది వేతనాలు నిలుపుదల చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాలు ఇవ్వకపోగా కంపెనీని త్వరలో మూసేస్తున్నామని చెప్పడం కార్మికులను మోసం చేయడమే అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సదుపాయాలు లేకుండా కార్మికులతో పనులు చేయించుకుంటూ వారికి సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడంపై కార్మిక శాఖ జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు చోరీ : ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సావరగూడెం గ్రామ పరిధిలోని జగనన్న కాలనీలో రైల్వే ట్రాక్ పక్కనే కాలనీ ఏరియాలో వేసిన విద్యుత్ స్తంభాల మెయిన్ వైరును చోరీ చేస్తున్న ఇద్దరిలో ఒకరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరొకరు పారిపోయారని, అతని కోసం వెదుకుతున్నట్లు తెలిపారు. వివరాల ప్రకారం కేసరపల్లి కి చెందిన సిలి రవి, రాంబాబులు కరెంటు వైర్ల చోరీని వత్తిగా చేసుకుని జగనన్న కాలనీలో కట్టిన వైర్లను కట్ చేసుకుని ఎత్తుకుపోయి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. మంగళవారం కూడా వారు వైర్లు చోరీ చేస్తుండగా స్థానిక కూలీలు గమనించి పట్టుకున్నారు. అయితే దొంగల్లో ఒకడైన రాంబాబు పరారయ్యాడు. మరో దొంగ రవిని పోలీసులకు అప్పగించారు. గన్నవరం ఎస్సై ప్రేమ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. గత నెల రోజుల్లో రూ.50 లక్షల విలువైన విద్యుత్ మెయిన్ లైన్ వైరు చోరీ అయ్యాయని కాంట్రాక్టర్ చెబుతున్నారు. పారిపోయిన రాంబాబును పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు.

'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

యువత పోరు పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : మోసాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువతను కూడా మోసం చేసిందని వైఎస్ఆర్ నాయకులు మండలి హనుమంతరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణ ఐరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక భయ్యా వారి వీధిలో మండలి హనుమంతరావు కార్యాలయంలో ఈనెల 12వ తేదీ మచిలీపట్నంలో నిర్వహించే యువత పోరు ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతిపై చంద్రబాబు సర్కారు మాట తప్పిందని మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరాడేందుకు యువత పోరు పేరిట నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగుమాల ఖాళి, తులిమిలి యషయ్య, పాలేటి చంటి, వెంపటి సైమన్, మట్టా జాన్‌విక్టర్, షేక్ సయ్యద్, మాదాసు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వాడకం నియంత్రించడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై క్షేత్రాధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం రానురాను ఎక్కువై మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లుతోందన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వాడకంపై దుష్పరిణామాలను ప్రజలకు, ప్లాస్టిక్ విక్రయించే దుకాణదారులకు, వ్యాపారస్తులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగించాలన్నారు. ఈనెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలు, వ్యాపారస్తులు నుండి స్వచ్ఛందంగా ప్లాస్టిక్ కప్పులు, కవర్లు, గ్లాసులు ఒకచోట పోగు చేయాలని వాటిని పంచాయతీ వాహనాల ద్వారా సిమెంట్ ఫ్యాక్టరీకి తరలించాలన్నారు. పర్యావరణహితమైన గుడ్డ సంచులు, కాగితపు సంచులు ఏ దుకాణంలో అమ్ముతున్నారో వారిని గుర్తించి కష్ట యోధులుగా పురస్కారాలను, ధ్రువీకరణ పత్రాలు అందజేసి సన్మానించాలన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా రూపుదిద్దుకునేందుకు ప్రజలను దుకాణదారులను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్, డిపిఓ అరుణ పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డి ఎల్ డి ఓ లు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవీన్ మిట్టల్ కాలనీలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. వేముల దశరథ రాముడు అనే వ్యక్తి వద్ద నుండి 11 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేశారు. సబ్‌ఇన్స్పెక్టర్ రామశేషయ్య, హెచ్‌సి మధు పాల్గొన్నారు.

రేషన్ డిపోలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో పలు రేషన్ డిపోలపై మంగళవారం సివిల్ సప్లై విజిలెన్స్ సిఐ ఉమర్ ఆధ్వర్యంలో దాడులు చేశారు. కేసరపల్లి రేషన్ డిపో 28లో సుమారు 5 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. డిపో డీలర్ శేషయ్యపై కేసు నమోదు చేశారు. గన్నవరం పట్టణంలోని బుద్ధవరం రోడ్లో ఉన్న జయంత్ డిపోని తనిఖీ చేశారు. 23 కట్టల బియ్యం అదనంగా ఉండడాన్ని గుర్తించారు. సదరు బియ్యం బస్తాలు పంపిణీ చేసే వాహనదారు తీసుకువెళ్లడంలో కొంత ఆలస్యమవటంతో డిపోలో స్టాకు ఎక్కువగా ఉన్నట్లుగా విచారణలో తేల్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డీటీ ప్రధాన్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, రామకోటీపురం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. /2025 తేది:7-3-2025

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, రామకోటీపురం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు ది. 18-3-2025 తేదీ ఉదయం 11-30 గంటలకు సీల్డు టెండర్లు కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు తేదీకి ఒకరోజు ముందుగానే టెండరు షెడ్యూలు ఫీజు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను. ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటారు ఆపరేటర్ పనికి (1)	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-
3.	గ్రామపంచాయతీ ఏరియాలో స్వీపర్ పనికి (1)	రూ.1000/-

నోట్ : 1) కాంట్రాక్టు లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పని మధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డు టెండర్లు ఆమోదించుటకు, లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీ వారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిధులను బట్టి పేమెంటు చేయబడును.

సం॥ శ్రీమతి ముడిమి లక్ష్మీ తిరుపతమ్మ, సర్పంచ్, గ్రామపంచాయతీ, రామకోటీపురం

సం॥ శ్రీ ఆది అశోక్, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, రామకోటీపురం.

గ్రామపంచాయతీ కార్యాలయము, ఈడుపుగల్లు

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.10/2025 తేది.11.03.2025

కంకిపాడు మండలం,ఈడుపుగల్లు గ్రామపంచాయతీ పరిధిలో వీధి కుక్కలను పట్టుకొని, నిపుణులైన పశు వైద్యులచే స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేసి తదుపరి పోస్ట్ ఆపరేషన్ కేర్ జాగ్రత్తలు తీసుకొని గ్రామానికి దూరంగా వదిలివేయు పనులు చేయుటకు బహిరంగ సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండరు ప్రక్రియలో పాల్గొనువారు.
- జంతు సంక్షేమ బోర్డ్ ఆఫ్ ఇండియా (AWBI) వారిచే గుర్తింపు పొంది ఉండాలి.
- కుక్కలకు ప్రాణహాని జరుగకుండా జాగ్రత్త వహించవలెను.
- జి.ఓ.ఎం.ఎస్ నెం.693,తేది.29.12.2020 నిబంధనల మేరకు పనిచేయవలసి ఉంటుంది.
- కుక్కకు ఒక్కింటికి రేటు ప్రభుత్వం నియమించిన రేట్లకు మించి ఉండరాదు.
- ఇతర షరతులు మరియు నియమ నిబంధనల కొరకు పంచాయతీ కార్యాలయపు పని వేళల యందు సంప్రదించవచ్చును.

టెండర్లు స్వీకరించు తేది : 19.03.2025 గురువారము ఉదయం 11 గం.ల నుండి 1 గం. వరకు

గమనిక :- టెండర్లను స్వీకరించుటకు,నిరాకరించుటకు,ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

సం. /- సి.హెచ్ కిరణ్ కుమార్, MBA, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1, గ్రామపంచాయతీ, ఈడుపుగల్లు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి :బండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఈ నెల 14న పిఠాపురం లో జరుగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను పురస్కరించుకుని మచిలీపట్నం నియోజకవర్గ జన శ్రేణులతో సన్నాహక సమావేశాన్ని బండి రామకృష్ణ మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పిఠాపురంలో 12 వ ఆవిర్భావ సభ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని మచిలీపట్నం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున జనసేన పార్టీ శ్రేణులు సభలో పాల్గొనేందుకు బస్సులు,కార్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, పంచాయతీ, వివిధ హోదాలో ఉన్న జనసేన పార్టీ శ్రేణులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బండి రామకృష్ణ

బహిరంగ వేలం ప్రకటన
గ్రామపంచాయితీ కార్యాలయం - నాగాయలంక

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా

ఆర్.ఓ.సి.నెం. 49/2025 తేది: 11-03-2025

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం, నాగాయలంక గ్రామపంచాయితీ పరిధిలో ది. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలులో తెలుపబడిన వేలంపాటకు ది. 17-03-2025వ తేదీన మధ్యాహ్నం గం. 2-30 ని॥లకు పంచాయితీ కార్యాలయం వద్ద పంచాయితీ సర్పంచ్ సమక్షంలో పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగవేలంపాట జరుపబడును. వేలంపాటలో పాల్గొనదలచిన వారు పంచాయితీకను ఏవిధమైన బకాయిలు ఉండరాదు మరియు గత ఆరు నెలల్లోపు తహసీల్దారు గారిచే పొందబడిన సాల్వెన్సీ రూ: 5,00,000/- విలువ గలది డిపాజిట్‌తోపాటు పాటల సమయంలో కార్యదర్శికి ఇవ్వవలెను. మిగిలిన వివరాలు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	మండలం పేరు	గ్రామ పంచాయితీ పేరు	ఐటమ్ వివరం	పాటకాలపరిమితి	ధరావత్తు
1.	నాగాయలంక	నాగాయలంక	రోజువారీ ఆశీలు	1.4..2025నుండి 31.3.2026వరకు	5,00,000/-
2.	నాగాయలంక	నాగాయలంక	వారపుసంత ఆశీలు	1.4.2025 నుండి 31.3.2026వరకు	5,00,000/-

గమనిక: 1.సదరు పాట పెరుగుతున్న యెడల అవసరమునుబట్టి పాట మధ్యలో కోరిన పిదప మరల డిపాజిట్ చెల్లించవలెను. 2.సదరుపాట అయిన వెంటనే హెచ్చుపాట దారుడు పాట సొమ్మును 24గంటల్లోపు చెల్లించవలయును.

సం/- కె.అంకాలు, సర్పంచ్, గ్రామ పంచాయితీ, నాగాయలంక

(సం॥) జె.హెచ్.వి.పవన్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, నాగాయలంక

గ్రామ పంచాయతి కార్యాలయము, నడకుదురు

చల్లపల్లి మండలం

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, నడకుదురు గ్రామపంచాయతీ ఈ క్రింది పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ది. 15-3-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు తగిన విలువలతో హామీపత్రము చెల్లించవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	పని వివరము	షెడ్యూలు కాలము	చెల్లించాల్సిన ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీం ట్యాంక్ ఆపరేటర్-1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు
2.	వీధి దీపముల మెకానిక్-1	--డిటో --	రూ.1000/-లు

నోట్ : 1) పంచాయతీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.

సం/- తోట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, నడకుదురు.

ఎంచుకున్న రంగాలపై పట్టు పెంచుకోవాలి

ప్రజాశక్తి - వన్ టౌన్ : విద్యార్థులు తమతమ రంగాలపై పట్టు పెంచుకున్నప్పుడు అనుకున్న విజయాలను సాధిస్తారని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులు హైదరాబాద్‌లోని ఐకియా స్టోర్స్ సప్లైచైన్ మేనేజమెంట్‌పై అధ్యయనం చేసి ప్రత్యేక స్టడీ రిపోర్ట్‌ను తయారు చేశారు. దానిని ఆ కళాశాల కార్యదర్శి అమర్‌సుధీర్ మంగళశారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రిటైల్ మార్కెట్ విస్తతమైందన్నారు. ఆ క్రమంలో అనేక సంస్థలు మార్కెట్‌లోకి వస్తున్నాయని వివరించారు. అందులో ఐకియా ఒకటన్నారు. దేశంలో ప్రముఖ సంస్థగా ఉన్న ఈ సంస్థ మార్కెటింగ్ తీరుపై తమ విద్యార్థులు స్టడీ రిపోర్ట్‌ను తయారు చేయటం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ మాట్లా డుతూ సప్లై మేనేజమెంట్‌కు సంబంధించి పలు అంశాలపై తమ విద్యార్థులు స్టడీ రిపోర్ట్‌ను తయారు చేశారన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్ మణికంఠ, అధ్యాపకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

'గీత్'తో నైపుణ్యాభివృద్ధి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జీవన నైపుణ్యాలు, వత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, విద్యార్థులను అధునాతన ఉద్యోగాలకు సన్నద్ధులను చేసేందకు 'గ్రాడ్యుయేట్ ఎంప్లాయిబిలిటీ ఎన్ హాన్స్ మెంట్ ట్రైనింగ్' (గీత్) శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లెర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ సౌత్ రీజినల్ హెడ్ ఆర్. పురుషోత్తం అన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్, సుజనా ఫౌండేషన్, లెర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ సంస్థల సహకారంతో కె.బి.ఎన్. కళాశాలలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురుషోత్తం మాట్లాడుతూ ఉపాధి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, చదువు పూర్తి కావటంతో నే విద్యార్థులను ఉద్యోగాలకు సన్నద్ధులను చేసేందుకు 'గీత్' ప్రోగ్రాం ప్రారంభించినట్లు చెప్పారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కష్ణవేణి మాట్లాడుతూ 80 గంటల పాటు ప్రత్యేక విధానంలో శిక్షణ ఇచ్చేందుకు వివిధ రంగాల్లో నిపుణులు ఈ శిక్షణలో భాగస్వాములు అవుతున్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ పి. ఎల్. రమేశ్, హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, సుజనా ఫౌండేషన్ ప్రతినిధి పైలా సురేష్ మాట్లాడారు. వేగంగా మారుతున్న పరిణామాలను తెలుసుకుని వాటికి అనుకూలంగా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి. రవీంద్ర పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో బంగారపు షాపు యజమాని మృతి చెందిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన గొడుగు నరసింహారావు కుమారుడు పొడుగు రాజేష్ ఇటీవల మక్కపేట గ్రామంలో గోల్డ్ షాప్ పెట్టుకుని నిర్వహిస్తున్నాడు. జగ్గయ్యపేట నుండి మక్కపేట వస్తుండగా మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, పిల్లలున్నారు. వత్సవాయి ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య మీద మనసు లగ్నం చేయగలుగుతారని సిడిపిఓ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక స్వచ్ఛంద సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పునర్వినియోగ శానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కిషోర దశలో బాలికలు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సహకార భారతి జాతీయ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి జానకి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు అందిస్తున్న సేవలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ఆహ్వానితులు సహకార భారతి రాష్ట్ర మహిళా ప్రముఖ్ నళిని మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా ఆడపిల్లలు ఎదగాలని సూచించారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల ప్రాజెక్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నో ఫుడ్ వేస్ట్, ప్రాజెక్ట్ బాల సంయుక్త ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. రీ యూజబుల్ (పునర్ వినియోగించే) శానిటరీ ప్యాడ్స్‌ను 300 మంది బాలికలకు అందజేశామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ సహకారాన్ని అందించిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కి కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రజా సమస్యల పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. జిల్లా సిపిఎం విస్తృత సమావేశం ఇబ్రహీంపట్నం కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్‌లో మంగళవారం జరిగింది. విస్తృత సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కారం లో పూర్తిగా విఫలం అవుతుందన్నారు. 8 న ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్రల్ని 17 వరకు సిపిఎం నిర్వహిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై మార్చి 22 నుంచి 28వ తేదీ వరకు మండలాల్లో పట్టణాల్లో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలను పెద్ద ఎత్తున ప్రజలపై వేసిందన్నారు ,స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల జేబులు కొల్లగొడుతుందని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం మండలాల్లో పెద్ద ఎత్తున కాలుష్యం పెరుగుతుందని, ప్రజలు రకరకాల జబ్బులతో బాధపడుతున్నారని అన్నారు. కాలుష్యం నివారణకు ప్రభుత్వాలు ఏ రకమైన చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలపై తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్, ఎం.నాగేంద్రప్రసాద్, ఇబ్రహీంపట్నం సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్, సిపిఎం సీనియర్ నాయకులు ఆలేటి విటల్ రావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు

యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రేమ విఫలం కావడంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆలూరుపాడు గ్రామంలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు ఆ గ్రామానికి చెందిన యలమర్తి సత్యనారాయణ–శైలజ భార్య భర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె శ్రావణి రెండవ కుమార్తె కీర్తన వీరిని ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కుమార్తె శ్రావణి లండన్‌లో ఎంఎస్ చదువుతుంది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన ఓ యువకుడిని ప్రేమించింది. 20 రోజుల క్రితం స్వగ్రహం వచ్చిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. విజయవాడలో ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు వత్సవాయి ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో మంగళవారం ప్రాజెక్టు సిడిపిఒ జె.లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలపై న్యాయవాది ఎం.బసవయ్య మహిళలకు అవగాహన కల్పించారు. డాక్టర్ వాసంతి పిసి, పిఎన్‌డిటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ నాగమణి, సూపర్వైజర్ ఆర్.ఎన్.రజినీ, జ్వాల, శారద, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్షునిగా నవీన్

నవీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నల్లగట్ల

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపి తిరువూరు మండల అధ్యక్షులుగా లక్ష్మీపురం సొసైటీ మాజీ అధ్యక్షులు, కాకర్ల గ్రామానికి చెందిన తాళ్లూరి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరువూరు సూర్యా రెస్టారెంట్ పంక్షన్ హాల్లో ఆ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. నాయకులు, కార్యకర్తలు నవీన్‌ను ఎన్నుకున్నారు. గ్రామాల్లో పార్టీ గ్రూపులు లేకుండా అందరిని ఏకతాటిపైకి తీసుకురావాలని నవీన్‌కు సూచించారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు మండల అధ్యక్షులుగా శీలం నాగ నర్సిరెడ్డి ఆరోగ్య సమస్య వలన మండల అధ్యక్షుడిగా కొనసాగలేనని చెప్పడంతో నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్, సీనియర్ నాయకులు మద్దిరెడి సూర్య నారాయణరెడ్డి, నరెడ్ల వీరారె డ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ ఎన్.సుధారాణి, ఎంపిపి గద్దల భారతి, జడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి, నాయకులు కలకొండ రవి, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో ఎలుకల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మద్దులపర్వ గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ, కుదపలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎలుకల వల్ల వరి పంటకు ఎంతో నష్టం కలుగుతుందని, నివారణకు అందరూ సామూహికంగా వ్యవసాయ శాఖ ద్వారా 100శాతం రాయితీపై ఇచ్చే బ్రోమోడయలోన్ అనే మందును విషపు ఎర రూపంలో పెట్టుకోవాలని విస్సన్నపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శశికళ తెలిపారు. బ్రోమోడయోలోన్ మందును 96 పాళ్లు నూకలు, 2 పాళ్లు నూనెలో కలుపుకుని విషపు ఎర తయారుచేసుకునే విధానాన్ని రైతులకు చూపించారు. తయారు చేసుకున్న ఎరను 10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టుకుని ఎలుక బోరియలు దగ్గర వేయాలని సూచించారు. ఈ బ్రోమోడయోలోన్ అనే మందుకి రంగు రుచి ఉండదని, ఎలుకలు అనుమానం లేకుండా తింటాయని తెలిపారు. **తిరువూరు :** జిల్లా వనరుల కేంద్రం, పంటను నాశనం చేస్తున్న ఎలుకలను నిర్మూలనకు ప్రభుత్వం ఉచితంగా మందులు తరపున చేస్తున్నట్లు విజయవాడ వ్యవసాయ ఉపసంచాలకులు మాధవీలత తెలిపారు. తిరువూరు మండలంలోని జి.కొత్తూరులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి వరిలో సామూహిక ఎలుకల నిర్మూలనపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఎలుకలు పంటను ఏ విధంగా నష్టం చేసేలా, ఎలుకల బలాలు బలహీనతలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పి.పద్మ, జి.అరుణ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.అరుణ్‌కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది బి.చరణ్ తేజ, ఎం.సువర్ణరాజు, శాంతకుమారి, కె.కోటేశ్వరి, రైతులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** ఎలుకల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా, సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం పాటించాలని మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్ సూచించారు. కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి సామూహిక ఎలుకల నివారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని బండిపాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. మండలంలో వరి పండించే అన్ని గ్రామాల్లో సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారిని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ వెంకటేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు. **మైలవరం :** రైతులందరూ ఎలుకలను సామూహికంగా నిర్మూలిస్తేనే పంటలకు మేలు జరుగుతుందని ఏడిఏ (డిఆర్‌సి) పి.మోనిషా సూచించారు. మంగళవారం మండలంలోని చంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మోనిషా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ కుమార్, ఎలుకల విషపు ఎర తయారీ విధానాన్ని చూపించి ముందును రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.సంధ్య రాణి మాజీ ఎంపిపి జొన్నలగడ్డ గంగాధర్ రావు, ఏఈఓ నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం లింగాల, మంగోల్లు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మరమ్మతులు చేయటం వలన విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎఇ వెంకటేశ్వరరావు తెలిపారు. కావున లింగాల, మంగోల్లు గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

ఖోఖో, వాలీబాల్ కోర్టులు ఏర్పాటు

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పిఎంశ్రీ పథకం కింద మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్తు హై స్కూల్లోని క్రీడ మైదానం మధ్యలో ఐదు లక్షల రూపాయలతో కోకో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ కోర్టులను క్రీడ మైదానం మధ్యలో ఏర్పాటు చేస్తుండటంతో క్రికెట్ ఆడేందుకు ఇబ్బంది అవుతుందని స్థానిక క్రీడాకారులు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం గ్రామ క్రీడ కారుల ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్లు కూడా ఆ గ్రౌండ్‌లోనే సాగుతుంటాయని తెలుపుతున్నారు గ్రామం అంతటికీ క్రికెట్ ఆడేందుకు ఈ గ్రౌండ్ మాత్రమే ఉన్నందున ఖోఖో,, కోర్టులను మైదానంలో ఓ పక్కగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఎర్రం శెట్టి నాగబాబుతో పాటు స్థానిక క్రీడాకారులు కోరుతున్నారు.

నేడు వ్యవసాయ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఉపాధి హామీ పనులు నూరు రోజులు పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పనిదినాలు వేసవి అలవెన్సు పే స్లిప్పులు బకాయి వేతనాలు గడ్డపారలకు ఇతర పనిముట్లకు నీళ్లకు మజ్జిగ యధావిధిగా అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని ఈనెల మార్చి 12 విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్ సిపిఎం కార్యాలయం నందు వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12 మహా ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం నాణ్యమైన బియ్యం గ్యాస్ బండ అందించాలని ప్రమాదాల చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల నగదు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలన్నారు. ప్రజా పంపిణీలో 13 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తదితర డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోని రుక్మిణి మేకల జ్ఞాన రత్నం ఆకుల శ్రీనివాసరావు రంగరాణి పాల్గొన్నారు.

8 మంది బైండోవర్

ప్రజాశక్తి - విస్సన్నపేట : తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయంలో భాగంగా విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండా, నర్మదానగరం గ్రామంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. వేమిరెడ్డిపల్లి తండాలోని పాత ముద్దాయిలు (08) మందిని మండల తహాశీల్దార్ వారి వద్ద బైండ్ ఓవర్ చేయడమైనదని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఎక్సైజ్ ఎస్ వి.కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు

- ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం బృందానికి సమస్యల ఏకరువు

మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం గొల్లనపల్లి గాంధీ బొమ్మ సెంటర్లో నిలిచిపోయిన మెయిన్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గాంధీబొమ్మ సెంటర్లో మెయిన్ రోడ్డు పక్కన మూడు నెలలుగా నిలిచిపోయిన డ్రైనేజీ పనులను స్థానిక మహిళలు నాయకులకు చూపించారు. ఆర్ అండ్ బి అధికారులు డ్రైనేజీ ఏర్పాటు చేయకుండా వదిలివేయడం వల్ల మురుగు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే డ్రైనేజీ సమస్య ఉత్పన్నం అయ్యిందని, మురుగు నిలిచిపోవడం వల్ల దోమలు వృద్ధి చెంది జనాలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. అనంతరం నిరుపేద రైతులతో కలసి ఆర్ఎస్ నెంబర్ 88లో భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలగాని సాంబయ్య, శివా చారి, తాత బ్బాయి, చిట్టెమ్మ, రాంబాబు, రామకష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : సిపిఎం బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పెందూరు గ్రామంలో జగనన్న కాలనీని సందర్శించారు. ఆ కాలనీలో మౌలిక వసతులతో రోడ్లు, మంచినీటి సమస్య ఉందని కాలనీవాసులు బందం దష్టికి తీసుకువచ్చారు. జగనన్న కాలనీ ఇందిరమ్మ కాలనీ మధ్యన సరిహద్దు రోడ్లో కరెంటు స్తంభాల వేయలేదని, అధికారులు దష్టికి తీసుకెళితే పట్టించుకుంటూ లేదని, చీకట్లోనే నడవాలిసీ వస్తుందని గ్రామస్తులు వాపోయారు. అలాగే అసంపూర్తిగా జగనన్న కాలనీలో బిల్లులు అవక మధ్యలోనే మిగిలిపోయిన బిల్డింగులు ఉన్నాయి. 24వ తారీఖున సచివాలయ ముందు రాయబార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఎంట్రు పార్టీ రాంబాబు, శ్యాంసుందర్, పొదిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : సిపిఎం బందం వైయస్సార్ కాలనీలో పర్యటించి కాలనీ వాసులు నుండి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులకు స్థానికులు సమస్యలు వివరించారు. దాదాపు 800 మంది కాలనీలో నివసిస్తున్నామని, మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, రక్షిత తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలో చిన్నపాటి వర్షానికి రోడ్లు చెరువుల్లాగా తయారవ్వడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ కాలనీలో సమస్యలు పరిష్కరిం చాలని, ఆగిపోయిన ఇళ్ళకు వెంటనే బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటన లో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కర్రిముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నంద్యాల ప్రభు, కలపాల దానయ్య, మహిళా కార్యకర్తలు శివలీల, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కంకిపాడులో సిపిఎం మండల కార్యదర్శి తాడంకి నరేష్, మండల కమిటీ సభ్యులు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం రోడ్డులో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ కంకిపాడు గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక దోమలు, దుర్వాసనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల కమిటీ సభ్యులు శ్రీహరి, కుమారి, జాన్ మోజేష్, శివశంకర్, మరియదాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామంలో సిపిఎం బృందం పర్యటించింది. డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని స్థానికులు బృందానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఖాసీం, సీఐటీయూ పెనమలూరు మండల కార్యదర్శి త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం మేకావాని పాలెంలో జగనన్న హౌసింగ్ కాలనీలో నివాస ముంటున్న కుటుంబాలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మ ణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మేకవానిపాలెంలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాలనీలో ప్రపభుత్వం వెంటనే వారికి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, ఎండి యూనస్, ప్రజానాట్యమండలి కార్యదర్శి తమ్ము యువ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : గత ప్రభుత్వం కన్నా రెట్టింపు విద్యుత్ బిల్లులు వస్తున్నాయని ఉపాధి కూడా సరిగ్గా లేని పరిస్థితుల్లో కరెంట్ బిల్లులు అధికంగా వస్తే ఎలా జీవించగలరని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. గుడివాడపట్నం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు విన్న ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంటు సర్ చార్జీలు సర్దుబాటు చార్జీలు, ట్రూఆఫ్ చార్జీలు తగ్గిస్తావని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి రజిని, సభ్యులు ఆర్ కొండా ,ఎల్ సురేంద్ర ,కష్ణ కిషోర్, కోసూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : రక్షిత మంచినీటి పైపు ద్వారా తాగునీరు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి సేలం నారాయణరావు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మొవ్వ మండల పరిధిలోని పెడసనగల్లు పంచాయతీ పరిధిలోని దళిత వాడలలో మంగళవారం సిపిఎం బందం పర్యటించింది. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ప్రధానంగా పంచాయతీ ద్వారా రక్షిత తాగునీరు పైపులైను లేనందున మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పంచాయతీ పైపు లైన్ ద్వారా మంచి నీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేక వర్షాకాలం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ సౌకర్యం లేనందునవల్ల కుటుంబాల మధ్య వ్యక్తిగత గొడవలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపినట్టు తెలిపారు. శిథిలమైన రహదారులను అభివద్ధి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు అయినంపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి మండలంలో...

చల్లపల్లి మండలంలో...

గన్నవరం మండలంలో...

గుడివాడలో...

కంకిపాడు మండలంలో...

మొవ్వ మండలంలో...

ఆర్‌డిఒకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ధాన్యం కొనాలని వినతి

ప్రజాశక్తి ఉయ్యూరు : కౌలు రైతులకు ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే నూతన చట్టం రూపొందించాలని, కష్ణా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి నూర్పుళ్ళు పూర్తయ్యే వరకు ధాన్యం కొనుగోలు చేయాలని, అపరాల పంట మినుము కు 9000 రూపాయలు ధరకు రైతుల నుండి కొనుగోలు చేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు మంగళవారం ఉయ్యూరులో ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, జిల్లా నాయకులు, బి వి శ్రీనివాసరావు , మరియ దాసు, అన్నే సుబ్బారావు పాల్గొన్నారు.

టాపర్లను అభినందిస్తున్న సీఐ

శ్రీ మల్లికార్జున హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని శ్రీ మల్లికార్జున హైస్కూల్ వార్షికోత్సవం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిధు లుగా సీఐ బి. వి శివప్రసాద్, ఎన్ టి టి ఎఫ్ మేనేజర్ పద్మ హాజరయ్యారు. చదువులో రాణించి మెడల్స్ పొందిన విద్యార్థులను అభినందించారు. శివప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత శక్తిని వెలికి తీయాలన్నారు. మీ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల హెచ్ఎం మాధవి లత మాట్లాడుతూ.. ఈ రోజుల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తే ఏదైనా సాధించగలరని చెప్పారు. ఇక్కడ చదువుతున్న వారిని సొంత పిల్లలుగా చూస్తూ క్రమశిక్షణ, జ్ఞానంతో పాటు పిల్లలకు అవసరమైనవన్నీ ఇస్తున్నట్లు చెప్పారు. సాంస్కతిక కార్యక్రమాలతో పిల్లలు అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్సిహెచ్ రాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సంపద కేంద్రాలకు పంపించాలని పమిడిముక్కల ప్రత్యేక అధికారి ఎం.ఎన్ రాణి అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, సంపద కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. తాగునీటి సమస్య రాకుండా వ్యాసాక అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీరు సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాంచారయ్యకు డాక్టరేట్

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కంప్యూటర్ సైన్స్ విభాగంలో మురారి నాంచారయ్యకు పిహెచ్‌డి పట్టా ప్రదానం చేశారు. కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం సహా ఆచార్యులు డా. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో కిడ్నీ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, మెరుగైనచికిత్స అందించే సమాచారం పై పరిశోధనా గ్రంథాన్ని సమర్పించడం ద్వారా నాంచారయ్య డాక్టరేట్ అందుకున్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ ఆచార్య సుందర కష్ణ, విభాగ అధిపతి డా. బాబు రెడ్డి లు నాంచారయ్య ను అభినందించారు.

పిల్లల ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పిల్లల మానసిక, శారీరక నైపుణ్యత ఎదుగుదలకు అంగన్వాడీ కార్యకర్తలు తగు చర్యలు తీసుకోవాలని గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎ విజయ ఫ్లోరెన్స్ తెలిపారు. మండలంలోని అంగలూరు ప్రాథమిక పాఠశాలలో పోషణాభీ పడాయి భీ శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల మానసిక, శారీరక, భాష, సాంస్కతిక, కళాభివద్ధి, పిల్లల నైపుణ్యత అంశాలపై ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 13 వరకు ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఏసీ డిపిఓ పద్మావతి, సూపర్వైజర్ ఈ వాణి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే చైతన్య యాత్రలు

ప్రజాశక్తి - వన్ టౌన్ : సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం పశ్చిమ నగరంలో 49వ డివిజన్ కొండ ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రజా చైతన్య యాత్రలో టైలర్ పేట ముక్కా హైమావతి వెంకటరమణ కళ్యాణమండపాన్ని స్థానికులు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజలు విజ్ఞప్తి చేశారు. కొండ ప్రాంతాల్లో పాడైన పైప్ లైన్లు, బోరింగ్ లు రిపేరు చేయటం లేదని మంచినీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగడంలేదన్నారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని కోరారు. వద్దులు, వితంతువులు వికలాంగులు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్ బాగు చేయాలని. ఈ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్లు కరెంటు సబ్సిడీని కుటుంబం యూనిట్ గా అమలు చేయాలని కోరారు. మల్లెల కొండలు ఏరియాలోర్‌టైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా చైతన్య కార్యక్రమం స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు కొనసాగిస్తామని సత్యబాబు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు రాజు, డివిజన్ కార్యదర్శి జి. బాల దుర్గారావు, నాయకులు ఎన్ గురప్ప, సిహెచ్‌దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లతో పాటు కృష్ణలంక ప్రాంతంలోని పలు డివిజన్లలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమం బుధవారం జరిగింది. ఆపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కృష్ణలంక 22వ డివిజన్ భ్రమరాంపురంలో నాయకులు ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్య ఏళ్ల తరబడి పరిష్కారం కావడం లేదని, దీని వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వివరించారు. చాలా కాలం నుంచి ఈ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. స్వర్గపురిలో దహన సంస్కారాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి.కృష్ణ మాట్లాడుతూ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నాయకులు తూబాటి తాండవ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సింగ్‌నగర్ 59 వ డివిజన్ 25 వ బ్లాక్ నుండి 30 వ బ్లాక్ వరకు సిపిఎం నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దోమల సమస్య తీవ్రంగా ఉందన్నారు. పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పనులు కల్పించాలన్నారు. సింగ్‌నగర్ 62వ డివిజన్ రాధానగర్ కాలేజీ ఎదురుగా ఉన్న "జి" ప్లస్ త్రీ అపార్ట్మెంట్ల వద్ద పాదయాత్ర జరిగింది. స్థానిక ప్రజలు సమస్యలను నాయకుల ఎదుట ఏకరవు పెట్టారు. ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు మాట్లాడుతూ కరెంట్ బిల్లులు పెద్ద ఎత్తున పెరిగి రావడంతో కరెంటు బిల్లులు చూసి భయపడాల్సి వస్తుందని అద్దెదారులందరికీఇల్లు ఇవ్వాలని కొత్తగా పెట్టుకున్న వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం నాయకులు జెల్లా నాగరాజు, తమ్మానాగరాజు,జె, నరేష్,యుం.డి అక్బర్,పి. పున్నారావు, మహిళా సంఘం నాయకురాలు ఎస్.సత్య తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్ జి+3 పార్టుమెంట్ ఏరియాలో ప్రజాచైతన్యయాత్ర కార్యక్రమం మంగళవారం జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దోమల బెడద, విద్యుత్ భారాలు, బ్లేడ్ బ్యాచ్ బెడద ఎక్కువగా ఉందని, శానిటేషన్, ఇళ్ల సమస్య తదితర సమస్యలను నాయకుల ఎదుట స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు డబ్బు కట్టిన లబ్ధిదారులందరికీ వెంటనే కేటాయిస్తామని హామీ ఇచ్చారని, హామీలు ఎందుకు అమలు పరచలేకపోయారో ప్రజలకు లబ్ధిదారులకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతల శ్రీనివాస్, ఎస్ కే పిరు సాహెబ్, దుర్గ కొండలు. అప్పన్న, వి మహేష్ ,వెంకటేశ్వరమ్మ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

22వ డివిజన్‌లో పరిశీలిస్తున్న బృందం

వన్‌టౌన్‌లో ,..

ప్రతి సచివాలయానికి విఆర్‌ఒ ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ : ప్రతి సచివాలయానికి తప్పని సరిగా ఒక విఆర్‌ఒను ఉంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విఆర్‌ఒస్ అసోసియేషన్ సంఘం సహ అధ్యక్షులు, జిల్లా విఆర్‌ఒ సంఘం అధ్యక్షులు రాట కొండ శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్‌జిఒస్ భవనం నందిగామలో నందిగామ డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాట కొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయాల క్రమబద్దీకరణలో భాగంగా రెండు సచివాలయాలకు కలిపి ఒకే విఆర్‌ఒ నియమించాలని ప్రభుత్వం ప్రతిపాదించడం సరైన విధానం కాదని తెలిపారు. నందిగామ డివిజన్ అధ్యక్షులు కె.లీలాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు కె.సురేష్, ఏలూరి రాంబాబు, సుధశ్రీ, వెలగా శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు టి.చంద్రశేఖర్, కె.నాఘభూషణం కె.నరేష్, పి.మణి బాబు, కె.వీర బ్రహ్మంతో పాటు డివిజన్ పరిధిలోని మండల అధ్యక్షులు, కార్యదర్శులు, విఆర్‌ఒలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - చందర్లపాడు : స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రగా మార్చుకొనేందుకు చందర్లపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో చెత్త ఏరివేతపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని ముప్పాళ్ళ పంచాయితీ కార్యదర్శి ఎం.సాయిరామ్ తెలిపారు. ఇన్చార్జ్ ఎంపిడిఒ ఎస్.వి.నాంచారయ్య ఇఒపిఆర్‌డి పి.ఏసుబాబు మాట్లాడుతూ గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనిచేస్తుందని ఆ చెత్తను అక్కడికి చేరవేసేలా ఏర్పాట్లు చేశామని ఇంటింటికి తిరిగి అవగాహన పెంచేలా తడి పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రంలో వేస్తామని అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందని దానిపై అవగాహన కల్పిస్తున్నామని, గ్రామ ప్రజలు అందరు కూడా చెత్తను రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడిపొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చేక్లాప్ మిత్రలకు ఇవ్వాలని తెలిపారు. కరపత్రాలు, స్టికర్స్ ద్వారా చెత్త నుండి సంపద కేంద్రం గురించి, తడిపొడి చెత్త వేరు చేసి ఇవ్వడంపై ఉపాధి హామీ పనులు వద్దకు వెళ్లి వారికి కూడా ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది. తద్వారా మన వీధి శుభ్రంగా ఉంటుంది. తద్వారా మన గ్రామం కూడా శుభ్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ నందిగామ' కోసం పాట్లు

ప్రజాశక్తి - నందిగామ : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నందిగామ పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛ నందిగామ నిర్మాణం కోసం నందిగామ పురపాలక సంఘం కమిషనర్ సివి రమణబాబు. ఉదయాన్నే ఇన్చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ గురునాథంతో కలిసి నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని ఏరియాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. స్వయంగా తెల్లవారుజామున 5 గంటలకే రోడ్లమీదకు వస్తున్న కమిషనర్ ఆయా వార్డుల్లోని సచివాలయ శానిటరీ సెక్రటరీలను వెంటబెట్టుకొని రైతుబజారు అన్నాక్యాంటీన్, ప్రధాన రహదారులపై శానిటేషన్ సిబ్బంది చేస్తున్న పనులను తనిఖీ చేస్తున్నారు. కమిషనర్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్న ఇవి రమణబాబు చాలా కాల క్రితం నుండి స్వచ్ఛ నందిగామ కోసం విస్తృతంగా పట్టణంలో ప్రతి ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. గతంలో చిందరవందరిగా ఉన్నా మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రం చేయిస్తున్నారు. కార్యాలయం ముందు భాగంలో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ఆసక్తికరమైన ఆయిల్ పెయింట్లుతో కూడిన వర్ణ చిత్రాలను ఏర్పాటు చేశారు.

అధ్వానంగా లింగాల బ్రిడ్జి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : లింగాల గ్రామ పరిధిలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం వత్సవాయి మండలంలో లింగాల గ్రామంలో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న లింగాల బ్రిడ్జిని గ్రామ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వైసిపి మండల అధ్యక్షులు గుత్తా శంకర్రావు నేతృత్వంలో గ్రామ పార్టీ నాయకులతో కలిసి బ్రిడ్జిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మున్నేరు వరద ప్రభావంతో బ్రిడ్జి డ్యామేజ్ జరిగిందన్నారు. 7 నెలలు గడుస్తున్న బ్రిడ్జికి సరైన మరమత్తులు చేపట్టకపోవడంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు ఈ బ్రిడ్జికి రైలింగ్ లేదు. తక్షణమే రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు.

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్ లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కొనతమాత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు మంగళవారం పంపిణీ చేశారు. దాములూరు గ్రామీణ వైద్యుడు ఇనపనూరిరామస్వామి (రాజు) 42 మంది పరీక్ష ఫ్యాడులు పెన్నులు పంపిణీ చేశారు. మంచిగా చదివి స్కూలుకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలోని హైస్కూల్ హెచ్‌ఎం వంకాయలపాటి ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జంగిల్ క్లీనింగ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం సోమవారం గ్రామం మాగల్లు గ్రామాల మధ్య 10 సంవత్సరాల నుండి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ కంచ చెట్లను తొలగించారు. దాదాపుగా ఏడు కిలోమీటర్ల మేర (రెండు వైపులా) జంగిల్ క్లీనింగ్ చేయడం జరిగింది. ఈ గ్రామంలో హిందూ శ్మశాన వాటికను కూడా కంప చెట్లు తొలగింపు చేశారు. సమాధులు వద్ద ఉన్న డంపింగ్ శుభ్రం చేయించారు. ప్రొక్లైన్ ద్వారా ముల్లకంచ చెట్లు తొలగించారు. పంచాయతీ కార్యదర్శి సాయి, గ్రామ టిడిపి పెద్దలు ఉప్పు కొండూరు గురు ప్రసాద్, మలినీడు శ్యాంప్రసాద్, జక్కుల సైదులు, గ్రామ నాయకులు పాల్గొని దగ్గరుండి పనులు చేయించారు.

మామిడి తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : మామిడిలో నల్ల తామర పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని నందిగామ ఉద్యాన అధికారి నీలిమ పేర్కొన్నారు. మంగళవారం నందిగామ మండలం కంచల గ్రామంలో నందిగామ ఉద్యాన శాఖ అధికారులు మామిడి తోటలు పరిశీలించారు. ఎకరానికి నీలి, తెలుపు రంగు అట్టలు 40 చొప్పున పెట్టుకోవాలని కోరారు. పూత మొదలు దశలో వేప సంబంధిత మందులు అజాడైరెక్టిన్ 10వేల పిపిఎం 2 ఎంఎల్ లేదా 3వేల పిపిఎం లేదా 1500 పిపిఎం 3 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని కోరారు. పొంగామియా సోప్ లేదా నీమ్ కెబిటి 7.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవచ్చని తెలిపారు.

రుణాల రికవరీ పేటిఎం ద్వారా చేయాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని మండల మహిళా సమాఖ్య సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామైక్య సంఘాల పనితీరు గురించి మాట్లాడుతూ అని విఒలలో ప్రతి నెలా రెండు సమావేశాలు నిర్వహించాలనీ సమావేశంలోనే పుస్తక నిర్వహణ పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు అన్నివిఒలలో ఉన్న నగదు పుస్తకాలు రాసుకొని ఆడిటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అర్హత ఉన్న ప్రతి సంఘానికి 20 లక్షల బ్యాంకు రుణాలు అందించాలని విఒఎలకు తెలిపారు.

సచివాలయ ఆరోగ్య కార్యదర్శులను వైద్యారోగ్య శాఖలో కలపాలి

ప్రజాశక్తి-విజయవాడ : గ్రామ వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శులను వైద్యారోగ్య శాఖలో కలపాలని ఏపీ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.జగన్మోహనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ అండ్ హెల్త్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.సి. హెచ్. శ్రీనివాస్ అధ్యక్షతన నగరంలో జరిగిన వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.గ్రామ, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శుల సమస్యలపై ఈ నెల 20న విజయవాడలోని ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవకి మాట్లాడుతూ రెండు ప్రభుత్వ శాఖల మధ్య సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు నలిగిపోతున్నారని అన్నారు. పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నెల 20న జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏ.వి.నాగేశ్వరరావు, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఇ.విజయ్, నాయకులు ఎస్.విజయలక్ష్మి, స్పందన, రాణి, సుజాత, సూర్యప్రభ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ 15 మందితో నూతన కమిటీ ఏర్పడింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏ.సూర్యప్రభ, జి సరోజిని ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా యం.వెంకటలక్ష్మి, షేక్. నాగమున్నీసా, సంయుక్త కార్యదర్శులుగా జి.బేబీ,యం.జ్యోతి,టి.శ్యామల ,కోశాధికారి వి.సుజాత ఎన్నికయ్యారు.

బైక్ చోరీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం మాగల్లు గ్రామంలో శనివారం రాత్రి పాలపాటి నరసింహారావు ఇంటి ముందు పార్కింగ్ చేసిన హోండా గ్లామర్ బైక్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. హోండా గ్లామర్ బైక్ నెంబరు బి ఎపి 16 డికె 0125 మాగల్లు గ్రామానికి చెందిన పాలపాటి నరసింహా రావు కుటుంబ సభ్యులు సాగర్ ఈవెంట్స్ బ్రాండ్ పేరుతో పెళ్లిళ్ల, శుభకార్యాలు నిర్వహిస్తూ ఉంటారు. ఇప్పటికే గత కొన్ని రోజులుగా నందిగామ నియోజకవర్గంలో వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో 900 అంగన్వాడీలు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : ఎపి రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రెండు, మూడు నెలల్లో 900 అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభించనున్నట్లు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం తెలిపారు. అంగన్వాడీల్లో తాగునీరు, టాయిలెట్స్ కోసం రూ.7 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గిరిజనుల కోసం 18 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 17వ తేది నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఈ నెల 17వ తేది నుండి 31వ తేది వరకు జరుగుతాయన్నారు. గుడివాడ, టౌన్, రూరల్ మండలాలలో 15 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూరల్ మండలంలోని మోటూరులోని గురుకుల పాఠశాలలో 1సెంటరు, అర్బన్ పరిధిలో పట్టణంలో 14 సెంటర్లు ఫాదర్ బియంకీ, మాంటిసోరిలలో 2 సెంటర్లు, ఏజికె, ఎస్‌పిఎస్, నలంద, ఎకెటిపి, విశ్వభారతీ, విద్యాలయ, త్రివేణి, హోలీ క్రాస్, ఉషోదయ, బేతవోలు సెంటర్లలో జరుగుతాయన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.45గంటల వరకు జరుగుతాయన్నారు. ఓపెన్ 10వ తరగతి పరీక్షలు ఏజికెలో ప్రత్యేకంగా 1 సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షకు 50 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం లోని బలరామునిపేట మూడు స్తంభాల సెంటర్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా గ్యాస్ బండలు పూర్తిగా డ్యామేజ్ అవ్వడంతో మచిలీపట్నం నార్త్ రెవిన్యూ సిబ్బంది సోమవారం గ్యాస్ ఏజెన్సీ ద్వారా మూడు ఫుల్ గ్యాస్ బండలు అందజేశారు. మచిలీ పట్నం నార్త్ డిప్యూటీ తహసీల్దార్ పేటేటి సత్యనా రాయణ, పి డి ఎస్ డి టి కె సుభాన్ బి, ఆర్ ఐ శేఖర్, విఆర్ఓలు పాల్గొన్నారు.

'యువత పోరు'కు పిలుపునివ్వడం హాస్యాస్పదం

ప్రజాశక్తి - గుడివాడ : జగన్ ఇంటి ముందు యువత పోరుబాట చేయాలని టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. మంగళవారం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న జగన్ ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేయమని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాత ఫీజు రీయింబర్స్ విధానం ద్వారా రూ.780కోట్లు పైన బకాయిలను విడుదల చేసిన ఘనత మంత్రి లోకేష్‌కే దక్కుతుందన్నారు. నాయకులు సూరగాని సూరిబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- 2047 గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం(పి4)తో ప్రతి ఇంటికి అభివద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర ఏ 2047 గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర- 2047 దిశగా ముందడుగు వేస్తుందని, సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి- 4 మోడల్ - ప్రభుత్వ, దాతల ,ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10 శాతం తెలుగు ప్రవాసులు, అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రజల విలువైన అభిప్రాయాన్ని స్కాన్ ద్వారా గాని swarnandhra.ap.gov.in లింక్ ద్వారా గాని అందించడానికి ఈనెల 25వ తేదీ వరకు ప్రజల భాగస్వామ్యం సంప్రదింపు కాలపరిమితిగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఉగాది రోజున పి-4 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించను న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సిపిఓ గణేష్ కష్ణ, సమాచార శాఖ ఉపసంచాలకులు యమ్ వెంకటేశ్వర ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కార్మికులకు ఈశ్రమ్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - గుడివాడ : ఆటోనగర్‌లో ప్రతి ఒక్క కార్మికుడు ఈశ్రమ్ కార్డును తప్పని సరిగా నమోదు చేసుకోవాలని గుడివాడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విఎన్ బిందు సూచించారు. మంగళవారం ఆటోనగర్ సిఐటియు కమిటీ గుడివాడ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా విఎన్ బిందు హాజరై మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ఏఎల్ఓ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో ఈశ్రమ్ నమోదు జరుగుతుందన్నారు. ఈ నమోదు కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి ఆటోనగర్లో కార్మికులందరి చేత నమోదు చేయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు, యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎండి రషీద్ బేగ్, ఎస్.కె మొహిద్దిన్ భాష, గేదెల త్రినాథ్, ఎస్కేశన్న, కల్వకుంట్ల నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్మికశాఖ ఎఎల్‌వో విఎన్ బిందు

మత్స్య సంపద యూనిట్లు నెలకొల్పేందుకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో మత్స్య సంపద యూనిట్లు సజావుగా నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో మత్స్య సంపద యూనిట్లు నెలకొల్పుటకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన 2020-21 సంవత్సరంలో మొదలై 2023-24 సంవత్సరంతో ముగుస్తోందన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2.60 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో పడవలు, వలలు, చేపల కియోస్కుల నిర్మాణం, ఐస్ పెట్టెల మూడు చక్రాల వాహనాలు, చేపల పట్టు పరికరాలు, రిటైల్ మార్కెట్లు తదితర 812 పశుసంపద యూనిట్లు మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు యూనిట్లను తప్పనిసరిగా నెలకొల్పేందుకు అధికారులందరూ సమిష్టిగా కషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సిహెచ్ నాగబాబు, డిటిడబ్ల్యుఓ ధూర్జటి ఫణి, డి ఆర్ డి ఏ పి డి హరిహర నాథ్, జెడ్పిసిఈఓ కన్నమ నాయుడు పాల్గొన్నారు.

నియామకపత్రం అందుకుంటున్న శ్రీమన్నారాయణ

కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ అధ్యక్షుడిగా శ్రీమన్నారాయణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవనిగడ్డకు చెందిన నరహరిశెట్టి శ్రీమన్నారాయణకు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు గొల్లు కృష్ణ అందజేసినట్లు శ్రీమన్నారాయణ తెలిపారు. పార్టీ తనకు అందజేసిన ఈ బాధ్యతలను నిబద్ధత తో నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీమన్నారాయణ చెప్పారు.

లైబ్రరీ సందర్శన

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటు మిల్లిలోని లైబ్రరీని ఎంపీపీ వెలివెల చిన్నబాబు మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా లైబ్రరీలో కనీస సౌకర్యాలు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్లు, సరైన ఫర్నిచర్ గాని లేవని లైబ్రరీకి వచ్చే సందర్శకులు ఎలా వస్తారని జిల్లా అధికారి వేములపల్లి రవికుమార్‌తో ఫోన్‌చేసి మాట్లాడారు. ఈ లైబ్రరీ మారుమూల అద్దె భవనంలో ఉండటంవల్ల సందర్శ కులు తగ్గారని, సొంత భవనం కనీస సౌకర్యాలు కల్పిస్తే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి సౌకర్యవంతంగా ఉంటుందని, దీని అభివద్ధికి ఎమ్మెల్యే కూటమి నాయకులు కషి చేయాలని ఎంపీపీ కోరారు. మండల ప్రజా పరిషత్ నిధుల నుండి లైబ్రరీ అభివద్ధికి కషి చేస్తామని ఎంపీపీ తెలిపారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలం లోని 23 గ్రామాలలో 1,292 మంది కూలీలు పనిచేస్తున్నారని, పొలాల్లో గుంటలు కావలసిన చిన్న సన్నకార రైతులు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపిడిఒ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని మంటాడ, తాడంకి, కష్ణాపురం, లంకపల్లి గ్రామాల్లో జరిగే జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటాల్డఉతూ జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి పనులు చేసే కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కూలీల మాస్టర్ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

జల క్రీడల శిక్షణ కేంద్రం పనులు పున: ప్రారంభం

ప్రజాశక్తి - నాగాయలంక : నాగాయలంకలోని జల క్రీడల శిక్షణ కేంద్ర నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో జల క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో అనువైన ప్రాంతంగా నాగాయలంకను గుర్తించి, జల క్రీడల శిక్షణ కేంద్రం మంజూరు చేసి భవనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నాడు తాము అందించిన ప్రోత్సాహంతో నాగాయలంకకు చెందిన కొందరు మత్స్యకార బాల బాలికలు నాగాయలంక వద్ద ఉన్న కష్ణానది బ్యాక్ వాటరులో ప్రాక్టీస్ ప్రారంభించి, ఇతర ప్రాంతాల్లో శిక్షణ పొంది నేడు జాతీయ స్థాయిలో రాణిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పతకాలు అందిస్తున్నట్లు తెలిపారు. తాజాగా నాగిడి గాయత్రి స్వర్ణ పతకం సాధించి ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. నాగాయలంకలోనే శిక్షణ కేంద్ర నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే మరిన్ని సత్ఫలితాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకొని వెళ్ళటంతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తమ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మనుగా డీ.ఎం.ఎఫ్.టీ నిధుల నుంచి రూ.రెండు కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి కె. ఝాన్సీ లక్ష్మీ, తహశీల్దార్ ఎం.హర నాథ్, ఎంపీడీఓ కె. సుధా ప్రవీణ్, మండవ బాలవర్ధిరావు, సర్పంచి కైతేపల్లి అంకాలు, తలశిల వెంకట నరసింహారావు, తలశిల స్వర్ణలత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

బిసిలకు అధిక ప్రాధాన్యత : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎమ్మెల్యేల కోట ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో టిడిపి బీసీలకు పెద్దపీట వేసి మరోసారి బీసీల పార్టీగా మరోసారి రుజువు చేసిందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ బీసీలను, ఎస్సీలను పెద్దల సభకు పంపిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ప్రశంసించారు. బీసీల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎనలేని కషి చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్ర సుధాకర్, పార్టీ నాయకులు బండే రాఘవ, టిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడమని నోటీసులు ఇవ్వలేదు : పేర్ని

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలో గత వైసీపీ ప్రభుత్వంలో జిల్లా కోర్టు సెంటర్ నిర్మించిన వైసీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మాజీ మంత్రి పెర్ని వెంకటరామయ్య (నాని) మంగళవారం ర్యాంపు నిర్మాణం చేపట్టారు.అధికార కూటమి నాయకులు ఈ విషయమై పోలీసులకు,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వైసీపీ కార్యాలయానికి చేరుకొన్నారు. ఈ విషయమై పేర్ని నాని డీఎస్పీ సిహెచ్ రాజా, చిలకలపూడి సీఐ అబ్దుల్ నబీతో ఇది అక్రమ కట్టడం అని తనకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. గతంలో మున్సిపల్ అధికారులు ఇది అక్రమ కట్టడమని నోటీసులు జారీ చేయడం కొసమెరుపు.

కరాటేలో నాగార్జున విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : నాగార్జున పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి మోదుగు వశిష్ట మాస్టర్ అసోసియేషన్ వారు చెన్నైలో నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ అండర్-15, 2025 పోటీలలో ప్రథమ స్థానంలో గెలుపొందినట్లు ప్రిన్సిపల్ కె.నరసింహారావు తెలిపారు. భోది వరల్డ్ రికార్డు అఫీషియల్ అటెంప్ట్‌లో కూడా యాక్టివ్ పార్టీస్పెంట్‌గా ఘనత సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తో పాటు నాగార్జున విద్యా సంస్థల కరస్పాండెంట్ వేమూరు నాగేశ్వరరావు, చైర్మన్ డి.హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.శేషగి రిరావు, డైరెక్టర్ టి.సూరిబాబు, స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ఆర్. సురేష్, ఉపా ధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలోని చిలుకూరు, దాములూరు గ్రామాల్లో చెత్త ఏరివేతపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని ఇఒపిఆర్‌డి వేములూరు మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రగా మార్చుకొనేందుకు కొరకు గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనిచేస్తుందని ఆ చెత్తను అక్కడికి చేరవేసే విధంగా ఏర్పాట్లు చేశామని, ఇంటింటికి తిరిగి అవగాహన పెంచేలా తడిపొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రంలో వేస్తామని అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందని దానిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు అందరు కూడా చెత్తను రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడిపొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రలకు ఇవ్వాలని తెలిపారు. కరపత్రాలు, స్టికర్స్ ద్వారా చెత్త నుండి సంపద కేంద్రం గురించి, తడిపొడి చెత్త వేరు చేసి ఇవ్వడంపై మూలపాడు, జూపూడి, కేతన కొండ గ్రామాల ఇఒలకు అవగాహన కల్పించారు. తద్వారా మన వీధి శుభ్రంగా ఉంటుంది. తద్వారా మన గ్రామం కూడా శుభ్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రహీంకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - కంచికచర్ల : అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం సానూభూతిపరుడు షేక్ రహీం (51)కు సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. కంచికచర్లకు చెందిన సిపిఎం సానుభూతి పరుడు అనారోగ్యానికి గురై విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం కంచికచర్ల రహీం నివాసంలో ఆయన మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, కోట కల్యాణ్, ప్రజా సంఘాల నాయకులు షేకూ షపాతుల్లా పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానూభూతి తెలిపారు. ఈ కార్యక్లమంలో సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై ర్యాలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 54వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో భద్రత భారీ బహిరంగ ర్యాలీని చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. పరిపాలన భావన సముదాయం నుండి గణన నియంత్రణ విభాగం వరకు చీఫ్ ఇంజనీర్, పర్యవేక్షక ఇంజినీర్లు, ఇతర ఇంజినీర్లు, ఉద్యోగిని, ఉద్యోగులు, అధికారులు, అధికారిణులు, పాల్గొన్నారు. భద్రత పాటించు, ఆనందంగా జీవించు, భద్రతకు గుర్తింపు, ప్రగతికి రాణింపు, నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. మానవ హారంగా ఏర్పడి వారిచే చీఫ్ ఇంజనీర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు.

పెసర రైతుల అవస్థలు

ప్రజాశక్తి - నందిగామ : రైతులు అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పండించిన పెసరు పంట కొనేవారు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మెట్ట ప్రాంతమైన నందిగామ డివిజన్లో అధికారి లెక్కల ప్రకారం ఈ ఏడాది పెసర సుమారు 3674 హెక్టార్లలో సాగు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రైతులు ఎక్కువగా పెసర ఎక్కువగా సాగు చేస్తున్నారు. పెసర కోసి పంట చేతికొచ్చి సుమారు ఆరు నెలలయినా కొనేవారు లేక రైతులు బయట తీసుకొచ్చిన అప్పును తీర్చలేక రైతులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.8,682 లు, బయట బహిరంగ మార్కెట్లో 6వేలు కే కొనుగోలు చేస్తున్నారు. నాఫెడ్ అధికారులు ఇంతవరకు మార్కెట్ యార్డ్ ద్వారా పెసలు కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ యార్డులో పెసలు నిల్వ ఉండటం వల్ల పురుగు పడుతుందని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు శీతల గిడ్డంగులకు తరలించారు. శీతల గిడ్డంగిల్లో అద్దెలు కట్టలేక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి వెంటనే నా ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రైతులు విజ్ఞప్తి చేశారు.

సెకండరీ హెల్త్ డైరెక్టర్‌ను కలిసిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 100 పడకల ఆసుపత్రి అప్ గ్రేడ్ కోసం ప్రభుత్వం నుంచి సూచనల రావడం, దానికి స్థల సేకరణ గురించి, శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది పెంపు గురించి మరి ఇతర అంశాలపై మంగళవారం తాడేపల్లి లో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఎ సిరి ఐఏఎస్ ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కలిసి పరిస్థితిని వివరించారు. ఈవిషయం పై సిరి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు.

ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఆస్తి కేపిటల్ విలువ మీద ఆస్తిపన్ను విధించే విధానాన్ని రద్దు చేయాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు డిమాండు చేశారు. బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ...ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఒక మెమోరాండాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి , మున్సిపల్ శాఖా మంత్రి ఈ మెయిల్ ద్వారా పంపించామన్నారు. కేపిటల్ విలువ మీద ఆస్తిపన్ను విధించటం కోసం గత ప్రభుత్వం చేసిన మున్సిపల్ సవరణ చట్టం 44/ 2020ని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే రద్దు చేయాలని ఈ మొమెరాండం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశామన్నారు. ఏప్రిల్ లోపు రద్దు చేయటం సాధ్యం కాకపోతే, ఏప్రిల్ లో పెంచే 15 శాతం ఆస్తిపన్ను పెంపుదలను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. సదరు సవరణ చట్టం 44/ 2020ని రద్దు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఈ చట్ట సవరణ చేసి ఆస్తి పన్ను విధించినప్పుడు తెలుగుదేశం పార్టీ కూడా వ్యతిరేకించిందని, ఆనాడు వ్యతిరేకించి నేడు అదే విధానాన్ని అమలు జరపటం సరైంది కాదని ఆ మెమొరాండంలో స్పష్టం చేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆస్తిపన్నును సమీక్షిస్తామని గతంలో ప్రస్తుతం సిఎం చంద్రబాబు నాయుడు హామీని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని కేపిటల్ విలువ మీద ఆస్తిపన్ను విధించే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ డిమాండు చేస్తుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు

వరద సాయం ఇంకెప్పుడిస్తారు? ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడ బుడమేరు వరద సహాయము ఇంకెప్పుడూ అందజేస్తారని ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం అసెంబ్లీ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం విజయవాడ బుడమేరు వరద సహాయంపై ఏపి మండలిలో హాట్ డిస్కషన్ జరిగింది. విజయవాడలో వరద బాధితులందరికీ సాయం అందలేదని సభ దృష్టికి ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ తీసుకువచ్చారు. పరిహారం అందని బాధితులకు వరద సహాయం ఇంకెప్పుడు అందజేస్తారని మంత్రులను ప్రశ్నించారు. గతంలో వరద సహాయం అందలేదని నేరుగా వందలాదిమంది కలెక్టర్ ఆఫీసుకు వచ్చి బాధితులు పిటిషన్‌లు అందజేశారని గుర్తు చేశారు. వరద సహాయంపై కమిటీ వేయాలని శాసనమండలిలో డిమాండ్ చేశారు.

శిక్షణా కార్యక్రమానికి హాజరైన అంగన్వాడీలు

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయాల్లో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భ, పడాయి బి శిక్షణా తరగతులు నిర్వహించారు. మంగళవారం నుండి మూడు రోజులపాటు అంగన్వాడి కార్యకర్తలకు ప్రీ స్కూల్ పిల్లలకు విద్యాబోధన, పోషణ మేధా అభివద్ధి భాషాభివద్ధిపలు అంశాలపై డిజిటల్ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట రావమ్మ కరుణకుమారి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పార్ధసారధి

ప్రజాశక్తి - మోపిదేవి : బహుముఖ ప్రజ్ఞాశాలి, అపార మేధావి, దివిసీమ నుంచి ఎదిగిన చరిత్రకారుడు దానశీలి గొర్రెపాటి పార్ధసారథి 86 ఏళ్ల పరిపూర్ణ జీవితంలో ఎన్నో మైలురాళ్లు ఎన్నో చారిత్రక విషయాలను వారసులకు అందించి కీర్తిశేషులుగా నిలిచిపోయారు. చివరి వరకు ఆయన ఆలోచనలు కార్యరూపం దాల్చేలా ఎంతోమంది శిష్యులను సంపాదించుకుని వారి ద్వారా తన ఆశయాలను నెరవేర్చుకోవాలని తలంపుతో అనితర సాధ్యుడిగా పార్ధసారథి గుర్తింపు తెచ్చుకున్నారు. పెదకళ్ళేపల్లి మూడు రోడ్ల కూడలిలో ఆయన నివాసం అందరికీ అన్నివేళలా స్వాగతం పలుకుతూ ఉండేదని పెద్దలు చెబుతారు. 1945లో పార్ధసారథి తండ్రి చల్లపల్లి రాజా జమీందారీ ఆస్థానంలో పనిచేసే నిమిత్తం ఘంటసాల నుంచి పెదకళ్ళేపల్లికి వచ్చారు. పార్ధసారథి బాల్యం ఘంటసాల లోనే గడిచింది ఆయన మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘంటసాల లోనే విద్యాభ్యాసం చేశారు. చల్లపల్లి విజయ స్కూల్ కరస్పాండెంట్ ఎన్నారై గొర్రె పాటి రంగనాథ్ బాబు వయసులో పార్ధసారథి కంటే పెద్దవాడైనప్పటికీ ఇద్దరు కలిసి చదువుకున్నారు.

నేడు సంస్మరణ సభ

పార్ధసారధి మరణ వార్త తెలుసుకున్న రంగనాథ బాబు అమెరికా నుంచి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అవనిగడ్డ శాసనసభ్యులు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తాను ఒక హితైషిని కోల్పోయానని తన సంతాపంలో పేర్కొన్నారు. దివి తాలూకాలో జరిగిన ప్రధాన సంఘటనలు, అలాగే చల్లపల్లి జమిందారి వ్యవస్థ, చరిత్ర, ప్రజల నుంచి ఎదురైన తిరుగుబాటు రాజులు రాజరికాలు అంతరించిపోయి ప్రజాస్వామ్యం ఫరిడవిల్లిన క్రమంలో అన్ని విషయాలపై పూర్తిపట్టు ఉన్న చరిత్రకారుడుగా పేరు గడించారు. ప్రజాశక్తి పత్రిక నిత్యపాఠకుడిగా పాత కమ్యూనిస్టు పార్టీలో చురుకైన మేధావి వర్గం తాలూకు వ్యక్తిగా శ్రేణులకు దిశా నిర్దేశం చేసేవారు. దివిసీమలోని వివిధ మండలాలకు చెందిన సిపిఎం కమిటీ సభ్యులు సలహాలు సూచనల కోసం నిత్యం పార్ధసారథి ఇంటికి వెళ్లే వాళ్ళమని మోపిదేవి మండల మాజీ సిపిఎం కార్యదర్శి విశ్వనాథపల్లి రాజారావు పార్ధసారధితో గల తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టులు ఎవరు ఎక్కడ కనపడినా ఆప్యాయంగా పలకరించే వారని, సిపిఎం ఆధ్వర్యంలో చేయాల్సిన పోరాటాలపై సూచనలు సలహాలు ఇచ్చే వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు తన సంతాపంలో పేర్కొన్నారు. పార్ధసారథి నిత్యం పెదకళ్ళపల్లి లోనే ఉండి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దారు. వ్యవసాయం అంటే ఆయనకి మక్కువ. పల్లెటూరి వాతావరణం, పాడిపంటలు నిరంతర ఊపిరిగా పరిపూర్ణ జీవితం గడిపిన పార్ధసారథి నేటి హైటెక్ యుగంలో ఆధునిక జీవనశైలి అపారమైన అవకాశాల కోసం అంటూ గ్రామాలను వదిలి పట్టణాలు పట్టణాలను వదిలి దేశాల దాటిపోతున్న నేటి యువతరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. నేడు బుధవారం పెదకళ్ళేపల్లి గ్రామంలో పార్ధసారథి సంతాప సభ జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఎందరో మేధావులు అతిరథ మహారధులు పార్ధసారథి అభిమానులు శిష్యులు పెద్ద సంఖ్యలో ఈ సభకు హాజరు కానున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.